చైనాపై భారత భవిష్యత్తు ఆధారం —3-వ పేజీ

బ్రిటిష్ ప్రధానికి టైమ్సుందలింపు —1-వ పేజీ

ఆంధ్రపత్రిక.

316269

రాజప్రతినిధి వీటో వేవెల్ హామీకి తృప్తి —2-వ పేజీ

ఒకేపతాకం, ఒకేనాయకుడు —4-వ పేజీ

The Andhra Patrika, Madras. | Regd. No: 1118. | Vol 32. | THURSDAY. 5th July, 1945. | No. 80. | వెల ఒకఅణా. | Founder : K. Nageswara Rao.

వ్యవహారములన్నీ ఆశాభరితంగానే ఉన్నాయి

సిమ్లాలో కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం

వేవెల్‌తో జరిపిన చర్చలగురించి ఆజాద్ ప్రకటన

పరిస్థితుల సింహావలోకనం చేస్తూ గాంధిజీ ప్రసంగం

కార్యవర్గానికి కాంగ్రెస్ సూచింపగల పేర్లపట్టిక

(ఆంధ్రపత్రిక విలేఖరి)

సిమ్లా, జూలై 3: నేటి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశములో మౌలానా అబుల్‌కలామ్ ఆజాదుగారు దీర్ఘంగా, వివరంగా ఒక ప్రకటన గావించిరి. ఆ ప్రకటనలో నాయకుల సభాప్రారంభమునకు పూర్వము తాను రాజప్రతినిధితో ముచ్చటించినప్పుడు జరిగిన చర్చలను, నాయకుల సభవారు గావించిన తాత్కాలిక నిర్ణయములను వారు వివరించిరని తెలియచున్నది. మౌలానా అజాదుగారి అభిభాషణము పూర్తియైన తరువాత గాంధి మహాత్ముడు ఉపన్యసించెను. మహాత్ముని ఉపన్యాసము పూర్తికాకముందే చర్చ వాయిదాపడినది.

లార్డు వేవెలుతో తాను జరిపిన సంభాషణలను గురించి, మౌలానా ఆజాద్, జనాబ్ జిన్నాతో తాను సాగించిన సంభాషణలను గురించి గోవిందవల్లభ్ పంత్ వర్కింగుకమిటీ సభ్యులకు సమగ్రంగా తప్పక తెలియజేసే వుంటారు. నాయకుల సమావేశ విశేషాలను కూడా వీరు చర్చిస్తారు.

ఈ వర్కింగు కమిటీ సమావేశంలో చర్చకు వచ్చే అంశాలు: (1) వైస్రాయి కార్యవర్గంలో పనిచేసే ముస్లిములలో జాతీయ ముస్లిములను కూడా చేర్చాలనే ఆజాద్ వాదనను బలపరచడం. (2) లీగు కలసి రాకపోయినటయితే, కాంగ్రెసు వారు అధికారాన్ని స్వీకరించవలెనా, వలదనా? (3) వైస్రాయికి పంపవలసిన పేర్ల జాబితాను తయారు చేయడం.

నాయకులసభ ముగిసేవరకూ గాంధిజి సిమ్లాలోనేఉంటారు

సిమ్లా జులై 3 గాంధిమహాత్ముడు బస చేసియున్న మాలర్‌విల్లా భవనమందు నేడు మంగళవారం మధ్యాహ్నం 2 గంటలకు కాంగ్రెసు వర్కింగుకమిటీ సమావేశమైంది. అధ్యక్షులగారు మౌనము వహించిరి.

సమావేశము సాయంత్రం 6 గంటల వరకు జరిగింది. చర్చలు జరిగినంతసేపు గాంధీజీ అక్కడనే కూర్చుండెను.

బొంబాయిలో వర్కింగుకమిటీ సమావేశమైనరాటినుండి నేటివరకు జరిగిన విశేషములన్నింటిని ఆజాదుగారు సమీక్షించిరి. పరిస్థితులు ఉత్సాహ జనకంగానే ఉన్నవన్నారు. నేటి వర్కింగుకమిటీ సమావేశంలోనుంచి సభ్యులు చాలా సంతృప్తితో బయటకు వచ్చారు. కాబట్టి వ్యవహారములు సవ్యంగానే ఉన్నవని తెలుస్తోంది.

వర్కింగుకమిటీ సమావేశానికి వచ్చిన సభ్యులందరూ శుక్రవారంనాడుకానీ శనివారంనాడుగాని తిరిగి సిమ్లానుండి బయలుదేరి వెళ్లిపోతారు. కనుక వ్యవహారము లన్నియు ఆశాభరితంగానే ఉన్నాయని తెలుస్తోంది.

వేవెలు సమావేశపరచిన యీ సిమ్లాసభ జయప్రదంగా సమాప్తమయ్యే వరకు ఆజాదుగారు తమకు యుద్ధమని భావించిన కీర్తిగా యావత్తు వ్యవహారములను జరుపుటకు ఆయనకు సర్వాధికారములు యివ్వడమైనది. ముస్లింలీగు నాయకులతో తిరిగి కాంగ్రెసు నాయకులు సంప్రతింపులు అసంతృప్తిగా తోచుచున్నది.

సిమ్లా సమావేశం పూర్తి అయ్యేవరకు గాంధీజీ సిమ్లాలోనే ఉంటారు. ఆజాదుగారికి కాశ్మీరు కలహాలను యిస్తూ ఉంటారు. ఇందుకోసమైన అంశము లేమియు ఇకలేవు.

వైస్రాయి కార్యవర్గమునకు అర్హులైన వారుగా కాంగ్రెసు తరఫున పేర్కొనబడువారి పేర్లు వర్కింగుకమిటీ సమావేశపు ఆమోదంనాడు ఆమోదింపబడును. అందరితో వర్కింగు కమిటీ నిర్వర్తించవలసిన పని యావత్తు ముగిసినట్లే.

(2 వ పేజీ చూడుడు)

లీగ్ అంగీకరించకపోయినా కార్యవర్గ నిర్మాణం జరగాలి

కాంగ్రెస్‌వర్గాలలో అభిప్రాయం

(ఆంధ్రపత్రికా విలేఖరి)

సిమ్లా, జూలై 3:

లీగ్ చేరినా, చేరకపోయినా కాంగ్రెస్ అధికారాన్ని స్వీకరించవలసిందేనని ఇక్కడ ప్రచారం జరుగుచున్నది.

లీగు చేరినా, చేరకపోయినా కాంగ్రెసు అధికారాన్ని స్వీకరించవలసిందేనని చాలామంది కాంగ్రెసువాదులు సూచిస్తున్నారు.

ఇటీవల ఇక్కడికివచ్చిన ఒక ప్రముఖ సంస్థాన మంత్రి, లీగ్‌తోవచ్చిన పేచీ కారణంగా కాంగ్రెస్ సిమ్లా సమావేశాన్ని విఫలం చేయకూడదని సూచించినట్లు తెలుస్తున్నది. కాంగ్రెస్ ముసల్మానులను అన్యదేశాలలో రాయబారులుగా నియమించవచ్చునని కూడా ఇతడు సలహా ఇచ్చాడు. ఆ యా రాయబార హోదాలలో వారందరూ ముస్లిములుగా, భారతీయులుగా ప్రచారం చేయడానికి వీలుంటుంది. తద్వారా వారందరూ భారత స్వాతంత్ర్యోద్యమానికి విశేషంగా సహాయపడగలరు.

ఏది ఎల్లాగైనప్పటికీ ఇప్పుడు కీలకమంతా వేవెల్ చేతిలోనే వున్నది.

సమావేశానికి వచ్చిన ప్రతినిధులందరూ ప్రస్తుతానికి తన నాయకత్వాన్ని ఆమోదించక తప్పదని ముందే చెప్పి, అందరి చేతా ఒప్పించాడు. తానే ఒక నిర్ణయానికి వచ్చి 14 మంది భారతీయులను పార్టీ నాయకులతో సమాలోచన జరిపిన మీదట ఎన్నికుంటాడు ఈ పార్టీ నాయకులు. ఆజాద్, జిన్నా, అంబేద్కర్, తారాసింగ్ గారలు. తాను నిర్ణయించిన 14 మంది పేర్లను సభ్యులందఱ ఆమోదం కోరడం సమావేశంలో చర్చకు పెట్టక పూర్వం పార్టీ నాయకులతో వేవెల్ సంప్రతిస్తాడు. ప్రముఖ నాయకులైన ఆజాద్, జిన్నాగార్లతో వైస్రాయి చర్చించడానికి కీలవుతుంది. అసలు జిన్నా లీగ్ తరఫున పేర్లను సూచిస్తాడా అన్నది కూడా సమస్యే. వేవెల్‌వద్ద జిన్నాగారు యీ విషయమై కొన్ని వివరాలను సేకరిస్తున్నారనే సూచన యిదివరకే తెలుపడింది. విషయజ్ఞులైన వారి ద్వారా జనాబ్ జిన్నా వైస్రాయిని యీవిషయాలను అడుగుతున్నట్లు తెలుస్తున్నది:

(1) కార్యవర్గంలో మొత్తం ఎంత మంది సభ్యులుంటారు? అందులో ఎవరెవారికి ఎన్నిస్థానాలెన్ని?

(2) భారతదేశంలోని ముస్లిములందరి తరఫున ప్రాతినిధ్యం వహించగల సంస్థ ఒక్క ముస్లిం లీగేనని వైస్రాయి భావిస్తున్నాడా?

(3) లీగు తరఫున నుండి సిమ్లాకు వేవెల్ ఆమోదిస్తాడా?

(4) ముస్లింలీగు వదలి పోవాలంటే వైస్రాయి ఏమి చేస్తాడు?

కార్యవర్గంలో 14 మంది భారతీయులు వుంటారనీ, వారిలో 5 గురు ముస్లిములు, ఇద్దరు షెడ్యూల్డు తరగతుల వారు, ఒక సిక్కు ప్రతినిధి, మిగతా ఒకరూ పార్సీ ప్రతినిధి వుంటారని వేవెల్ జిన్నాకు సమాధానం ఇస్తాడని కూడా ఈ విషయజ్ఞులే అంటున్నారు. ఇకపోతే, రెండవ ప్రశ్నకు, వేవెల్ సిమ్లా సమావేశంలో కాంగ్రెసు, ముస్లిం లీగులు రెండు అధికార హోదాలో పాల్గొంటున్నవి కనుక అని జిన్నాకు సమాధానం చెప్పవచ్చు. ముస్లింలీగుకు సంబంధించిన ముస్లిములు ముఖ్యంగా షరతులు తనకు పంపుచున్న రెండవ పరంపరనంటిని వేవెల్ జిన్నాకు చూపించవచ్చు. ఎవరెన్ని పేర్లను సూచించినప్పటికీ వైస్రాయి వేవెలు తన ఇష్టం వచ్చిన వారినే తీసుకోవచ్చు, సామర్థ్యం, పలుకుబడివుండి ఒక జట్టుగా పనిచేస్తారనే నమ్మకం వున్నవారినే కొత్త కార్యవర్గంలో చేర్చుకోవడమవుతుందని లార్డు వేవెల్ మొన్న శుక్రవారం నాడు ప్రకటించనే ప్రకటించాడు. ఈ అంశాలన్నిటిని దృష్టిలో వుంచుకొని జిన్నా జూలై 6 వ తేదీన లీగ వర్కింగ్ కమిటీ సమావేశాన్ని జరపవలసివస్తుంది.

గత శుక్రవారంనాడు జిన్నాచేసిన ప్రకటనవల్ల అల్పసంఖ్యాకులకు ఆందోళన కలుగుచున్నది.

జిన్నా కోర్కెప్రకారం ముస్లిములకు పదకొండు హిందువులతో సమాన ప్రాతినిధ్యం (మొత్తం స్థానాలలో నూటికి 40 పాళ్లు) ఇస్తే అల్పసంఖ్యాకులందరికీ కలసి 20 పాళ్లు మాత్రమే మిగిలి వుంటవని వీరి ఆందోళన.

ప్రస్తుత కార్యవర్గంలో హిందువులకు, ముస్లిములకు, బ్రిటిషు అధికార్లకు, అల్పసంఖ్యాకులకు అందరికీ ఒక్కరికి నూటికి 25 వంతుల ప్రకారం స్థానాలువున్నవి. వేవెల్ ప్రతిపాదనల ననుసరించి (కార్యవర్గంలో మొత్తం 16 స్థానాలు వున్నవనుకుంటే) అల్పసంఖ్యాకులకు మొత్తం స్థానాలలో నూటికి 25 వంతున స్థానాలు వుంటవి; బ్రిటిషు అధికార్లకు స్థానాలు నూటికి 12½ వంతులు తగ్గుతవి; హిందువులకు ముస్లిములకు నూటికి 6¼ వంతులు హెచ్చుతవి. మొత్తం సభ్యుల సంఖ్యలో హిందువులకు ముస్లిముల ప్రాతినిధ్యం నూటికి 25 వంతుల నుంచి 31¼ వంతులకు చేరుతుంది. అల్పసంఖ్యాకుల ప్రాతినిధ్యం కూడా హిందువులకు ముస్లిముల ప్రాతినిధ్యానికే ఏ విధంగాను తక్కువ వుండకూడదని వైస్రాయికి విజ్ఞప్తి చేశారు.

దేశంలో ఇండియన్ క్రిస్టియనుల సంఖ్య నిక్కచ్చగా లెక్కపెట్టి, తగిన చదువుకున్న వారు, కాబట్టి, కార్యవర్గంలో వారికికూడా ప్రాతినిధ్యం సాధించాలని ఆంగ్ల ప్రయత్నిస్తున్నాడు ఆయన ప్రయత్నాలు ఫలించవచ్చు.

ఆంగ్లో ఇండియన్ వర్గ నాయకుడు ఆంగ్లో ప్రభుత్వాలు పాపం పలించడం లేదు, రిస్పెక్టసన్ మీదట్టి వారిని చూడాడు కాని లాభంలేకపోతున్నది,

బ్రిటిష్ ఎన్నికలు

చర్చిల్‌కు 'టైమ్స్' మందలింపు

ప్రధానిప్రచారసభలోగల్లంతు

లండన్, జూలై 3: బ్రిటిష్ వోటర్లు రేపు పోలింగుస్టేషన్లకు వెళతారు. ప్రతి నియోజకవర్గంలోనూ చాలా హడావిడిగా ఉంది.

కన్సర్వేటివ్ పక్షంవారు మళ్లాలాస్కీ వివాదము లేవదీసారు. ఎన్నికల విషయంలో నిష్పాక్షిక విధానాన్ని అనుసరించకూడదు ఉన్న టైమ్స్ చర్చిల్‌ను మందలించింది. ప్రజలదృష్టిని అసలు విషయాల నుంచి మార్చడానికి వేవెల్ వివాదాన్ని ఉపయోగించటం నిరుపయోగం అనీ అది ఎన్నికలకు గానీ, పార్లమెంటుకు గానీ, ఉపయోగపడదని టైమ్స్ హెచ్చరించింది.

చర్చిల్‌సభలో గలబా

సర్వాత్రి ప్రధాని చర్చిల్ బ్రెంట్‌ఫోర్డ్ బ్రాడ్ నియోజకవర్గంలో ఉపన్యసించడానికి వెళ్లారు. కాని స్పీకర్ యంత్రాన్ని ఉపయోగించినా, ఆయన పెదవుల కదలిక కనిపించిందేగాని, ఒక్కమాట వినిపించలేదు. బ్రెంట్ బ్రాకన్, విన్‌స్టన్ చర్చిల్‌లు దగ్గరి సంబంధం గలవారు మాసుకున్నారు. సభకులు చర్చిల్ ఉపన్యాసం విశేషాలలో తేలేలేదు.

కన్సర్వేటివ్ పక్షం వారు [illegible] ప్రోత్సహిస్తున్నారనే అభియోగంలో ఏమీ సత్యం లేదని చర్చిల్ ఒకప్రకటన చేసినాడు. తమపార్టీవారు ఎలాగైనా సర్వతామనేదీమాలో [illegible] వోట్లు వేయరేమో అనే [illegible]న్ని కన్సర్వేటివ్ పత్రికలు వెల్లడిస్తున్నవి.

కన్సర్వేటివ్ సభ్యులో ఎక్కడా యువక బృందం కనిపించకపోవడం కూడా కన్సర్వేటివ్ పార్టీ పెద్దలను కలవరపెడుతూ ఉంది.

లీగ్‌తో కాంగ్రెస్ రాజీయత్నం ఇంక జరిగే అవకాశం లేదు

అధ్యక్షులు జిన్నాగారు చేతులారా అవకాశాన్ని చెడగొట్టుకున్నారు

సిమ్లా, జూలై 3 జిన్నాగారు మకాం చేసిన సిసిలిహోటలు భవనంబైన ముస్లిం లీగువారి జండా కొయ్యకు సగంవరకు రిక్కబారి అమంగళంగా ఎగురుతోంది.

లీగు నియంతయైన జిన్నాగారిక చేయగల్గినదిలేక తమరెకపువారు పేర్ల జాబితాను వేవెలువద్ద దాఖలుచేయుటకు సమ్మతించారు. చిట్టచివరకు ముస్లింలీగువారికి ఎన్నిస్థానములు వస్తాయియిస్తే అన్నింటిని ముస్లింలీగు స్వీకరించవలసి వస్తుంది. ముస్లింలీగు తన పట్టుదల సగం వదులుకుంది. తన ఆట సాగక సగం గీకిపోయింది. ఎన్నికపత్రములు సల్లినప్పటికీ ఫలితం లేకపోయింది.

జనాబ్ లాలు నెహ్రూగారు వచ్చిన తర్వాతి రోజున జిన్నాతో కాంగ్రెసు తరఫున మాట్లాడనేలేదు. గాంధీతో మాట్లాడడానికి జిన్నా ఎప్పుడు వస్తానన్నప్పటికీ గాంధీజీ స్వాగత మివ్వడానికి సదా సంసిద్ధంగా ఉన్నాడు. కాని, గాంధీజీద్వారా జిన్నాతో మాట్లాడడం జిన్నాగారి స్వాతిశయమే వారిని అందు నిందుకు కాపుకాడా చేసింది. ఆయనకు సమస్యలేవాళ్లు ఏపార్టీలోను లేరు. ఆయన పార్టీలోనివారే ఆయన మీద తిరుగుబాటు చేస్తున్నారు. ఈ విధంగా వస్తుకు కల్పించినది ఆయనే. అందులో నుంచి ఆయన ఏదైనా దారిమాచి బయటపడితేనేతప్ప ఆయనపార్టీవారు ఆయనను హర్షించరు.

వేవెలు ప్రభుత్వతో జిన్నాగారు ప్రయోగించిన చాలా సార్లు మాట్లాడిరి కాని, జిన్నా అందువల్ల సాధింపగల్గినది

(2-వ పేజీ చూడుడు)

చైనా-రష్యా ఒడంబడిక

మాస్కోలో సూంగ్ సంప్రతింపుల ఫలితం

మాస్కో, జులై 3 చైనా ప్రధాని డాక్టర్ సూంగ్ సోవియట్ అధికారులతో జరుపుకొన్నవ్న సంప్రతింపుల ఫలితంగా ఉభయదేశాలమధ్య ఒకఒడంబడిక జరిగే అవకాశం కలిగించింది అని విదేశాంగ డిప్లమాటిక్ ఉద్యోగి అమెరికన్ అసోసియేటెడ్ ప్రెస్ విలేఖరికి చెప్పినాడు. చైనా, రష్యా అధికారుల సమావేశం అంటూ జరిగి చాలాకాలం అయిందనీ, ఈ సమావేశంలో ఉభయులకూ ప్రధానమైన అనేక విషయాలు చర్చకు రాగలవని కూడా ఈయనే తెలియజేసినాడు. చైనా వారు రష్యా నుంచి ప్రత్యేకసహాయం ఏమీ కోరడంలేదు. బ్రిటన్, అమెరికాలే చైనా అవసరాలను తీర్చాలని చైనావారు భావిస్తున్నారు.

జిన్నా - నెహ్రూ

సిసిల్ హోటల్లో కాకతాళీయసమావేశం

సిమ్లా, జూలై 4. పండిత జవహర్లాల్ నెహ్రూ, డాక్టరు ఖాన్ సాహెబ్‌బరు, శ్రీమతి కమలాదేవి చట్టోపాధ్యాయలు కొంటబెట్టుకొని ఈ వుదయం 11-20 గంటలకు సిసిల్ హోటలుకు వెళ్లారు. సరిగా అదేసమయంలో అక్కడ జనాబ్ జిన్నా పడకకుర్చీలో కూచునివున్నారు. పండిత నెహ్రూ ఆయనదగ్గరకు వేసి జిన్నాతో కరస్పర్శచేశారు. అతని పక్కనే కొంచెంసేపు కూచున్నారు.

పండిత్ నెహ్రూ, జనాబ్ జిన్నా ఇద్దరూ ఐదునిమిషాలసేపు మాట్లాడుకున్నారు. తర్వాత నెహ్రూ డాక్టర్ ఖాన్ సాహెబ్ గదిలో కెళ్లి, ఆయనతో (ఖాన్ సాహెబ్‌తో) సమాలోచన జరిపాడు.

సంకేత నెహ్రూ సిసిల్ హోటలువద్దకు రాగానే, చాలామంది జనం చేరారు. నాయకులు ఇద్దరూ కలసి కూచున్నప్పుడు "కెమెరామెన్" ఫొటోగ్రాఫులు తీశారు.

జనాబ్ జిన్నాను పండిత్ నెహ్రూ కలుసుకోవడం కేవలం కాకతాళీయమే.

కాంగ్రెస్ కార్యవర్గం రెండవరోజు సమావేశం

సిమ్లా జులై 4: నేడుదయం 9 గంటలనుంచి 11-30 వరకూ తిరిగి కార్యవర్గ సమావేశం రాష్ట్రపతి ఆజాద్ భవనలో జరిగింది. మధ్యాహ్నం సమావేశం మహాత్ముని మకాం మనోర్ విల్లాలో రెండు గంటలకు ప్రారంభమైంది.

ప్రత్యేక ఆహ్వానంపై జలియత్-ఉల్-ఉల్మా-హింద్ సంఘ అధ్యక్షుడు సభకు హాజరైనాడు.

భారతవిదేశాంగమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ

సిమ్లావర్గాల్లో ఏకాభిప్రాయం

(ఆంధ్రపత్రిక విలేఖరి)

సిమ్లా, జులై 3: పండిత్ నెహ్రూ రాకతో సిమ్లా వాతావరణం తిరిగి మారిపోయింది. ఆ తరువాత జవహర్‌లాల్ నెహ్రూ మూడవతారిత నాయకుడని మహాత్ముని భావం. భారతదేశానికి పండిత్ నెహ్రూయే ఇక విదేశాంగమంత్రి కాబోతున్నారని ఇక్కడ అంటున్నారు. వైస్రాయి వేవెల్‌వద్దకు వెళ్లి నెహ్రూ నిన్న రాత్రి చర్చించుకున్నాడు. వీరు ఉభయులూ అపరిచితులు కారు. క్రిప్సు రాయబారాల సందర్భంలో కలుసుకొన్నారు. ఇప్పుడు కిరిద్దరూ ఏమి మాట్లాడుకున్నారో ఎవరికీ తెలియదు. వైస్రాయి వేవెల్‌తో సంభాషించి నెహ్రూ గబగబా గాంధిజీవద్దకు వెళ్లాడు. అక్కడ ఆజాద్‌తోనూ, ఇతర వర్కింగ్‌కమిటీ సభ్యులతోనూ సమాలోచన జరిపాడు.

దేశాయ్, రాజాజీలస్థానం

(ఆంధ్రపత్రిక ప్రత్యేక విలేఖరి)

సిమ్లా, జులై 3: కాంగ్రెసు హైకమాండ్ ఆజ్ఞాపించిన పక్షంలో, రక్షణ మరియు విదేశీ సుముఖంగావున్నట్లయితే, వైస్రాయి కార్యవర్గంలో సభ్యత్వం స్వీకరిస్తానని పండిత్ నెహ్రూ అన్నారు. ఈ మాటలను బట్టి, భారతదేశ భావి విదేశాంగ మంత్రి పండిత్ నెహ్రూ అని ఇక్కడ భావించవలసివుంటున్నది. వైస్రాయి కార్యవర్గానికి ఏ పార్టీకి సంబంధమైనవారైనప్పటికీ ఉద్దేశించినట్లుగా వారినే ఎన్నికలంటూ అని గాంధీజీ అనడంవల్ల, ప్రముఖనాయకులు కేంద్రప్రభుత్వంలో పనిచేయడం మంచిదని ఆయన అభిప్రాయాన్ని తెలపడంవల్లా, విదేశాంగమంత్రి పండిత్ నెహ్రూ అన్నట్లు వినవచ్చునని ఊహించి తిరిగి [illegible] ఏర్పడుతున్నది. రాజగోపాలాచారిగారు ఇచ్చి ఊతతో ఘాలాభాయి దేశాయి, లియాకత్ ఆలీఖాన్‌గారలు వైస్రాయితో రాయబారాలు సాగించి పరిస్థితిని ఇంతవరకు తేలిపారు. ఏవప్పటికీ, ప్రస్తుతం అందరిదృష్టి గాంధీ, జిన్నా, పటేల్, నెహ్రూ వంటివారి అగ్రనాయకులపై వున్నదిగాని, దేశాయి, రాజాజీలపై లేదు. కాంగ్రెసు వర్కింగుకమిటీ నిర్ణయించిన కూడా ఈ ప్రముఖ నాయకుల వంటి [illegible] అవసరం.

(2 వ పేజీ చూడుడు)

నాయకత్రయ సమావేశం

పాట్స్‌డామ్‌లో జరుగునని పలుపంతి

లండన్, జూలై 3: నాయకత్రయ సమావేశం ఏర్పాటు జరిగితే ఇంతవరకూ చాలా రహస్యంగా ఉంచారు. సమావేశం పాట్స్‌డామ్, జర్మన్ మిలిటరిజం జన్మస్థానంలో జరుగునని తెలుస్తూఉన్నది. బహుశః వచ్చే మంగళవారం సమావేశం జరుగవచ్చును అని అధికారవర్గాల అభిప్రాయం. మంగళవారం తరువాత జరుగవచ్చునని కొందరంటున్నారు.

బర్లిన్‌లో నాలుగు నాయకత్రయ సమావేశానికి తమతోపాటు రావలసిందని చర్చిల్ ఆట్లీని ఇంతవరకూ ఆహ్వానించియుండెను. ఇప్పుడు ఆ ఆహ్వానాన్ని ఉపసంహరించుకునేలా కనిపిస్తుంది.

హారీహాప్కిన్స్

వాషింగటన్, జూలై 3. త్వరలో జరుగనున్న నాయకత్రయ సమావేశానికి అమెరికా అధ్యక్షులతోబాటు హారీహాప్కిన్సు హాజరుకారని తెలుస్తుంది. ప్రభుత్వోద్యోగులన్నింటిమీదా ప్రస్తుతానికి నిలవు పుచ్చుకున్నట్లేనని అధికారవర్గాల అభిప్రాయం.

లీగు వర్కింగుకమిటీ

సిమ్లా, జూలై 3 ముస్లింలీగు వర్కింగు కమిటీవారు సిమ్లాలో ఏలెలు హోటలులో జూలై 6 తేదీన ఉదయము 10 గంటలకు సమావేశమవుతుని నవాబ్‌జాదా లియాకతాలీఖాను గారు ప్రకటించారు.

భారతప్రజలకు మౌలానా అజాద్ సందేశము

సిమ్లా, జూలై 3. కాంగ్రెస్ మహాసభాధ్యక్షులు మౌలానా అజాద్‌గారు భారతప్రజలకు ఒక సందేశము, మహమ్మదీయులకొక సందేశము పంపుచున్నారు.

భారతప్రజలకు పంపిన సందేశ మిట్లున్నది: మన రాజకీయ జీవితములో నిధి విషమసమయము. కనుక దేశములో ఉత్పన్నమైన తాత్కాలిక పరిస్థితియొక్క నిజమైన అర్థమును మనము తెలిసికొనుట అత్యవసరము. వేవెల్ ప్రతిపాదనలకు మనము అనవసర ప్రాముఖ్య మొసంగరాదు. పరిస్థితులవల్ల యేర్పడిన ఆవశ్యకతలను మనము నిర్లక్ష్యము చేయరాదు. మన సిద్ధాంతముల రక్షణకు అనుగుణమగు విధమున ఉద్దేశోత్తరమగు పరిష్కారమై, మనలను స్వాతంత్ర్య గమ్యస్థానమునకు తీసికొనిపోవునట్లు మన యెదలదానిని ఉపయోగించుకొనవలెను మన మెన్నడు మరియాగారు. ఇట్టిమార్గము లేనిచోట మనము కడుంగడు జాగ్రత్తగా అడుగు వేయవలెను. మన దృష్టి నిండు రేఖాచిత్రమైనను తొలగరాదు.

భారత మహమ్మదీయులకు సందేశము

భారత మహమ్మదీయులకు మౌలానా అజాద్‌గారు ఈ క్రింది సందేశ మంపుచున్నారు. మహమ్మదీయులు అనుమానములు, యిబ్బందులు కాంగ్రెసులో చేరియున్న మహమ్మదీయులకు తెలియవని భారతమహమ్మదీయులకు తెల్పుటకు తెలపగోరు. ఈ అనుమానములను, యిబ్బందులను తొలగించుటకు సరియైనమార్గమేది అను విషయము విచారణీయము. ఆశయముల విషయమై జాతీయ నాయకులు మహమ్మదీయులకు లీగులో చేరియున్న మహమ్మదీయులకును భేదాభిప్రాయ మేమియులేదు. స్వతంత్ర భారతదేశములో మహమ్మదీయులు గౌరవప్రదముగా జీవించుట అందరి ఆశయమైయున్నది. ఆశయము విషయమై భేదాభిప్రాయము లేకపోయినను ఈ ఆశయ సాధనకు అవలంబింపవలసిన పద్ధతులపై ఉభయులకు భేదాభిప్రాయము కలదు. కనుక యిప్పుడు విశాల దృష్టి, ఉదారత్వము, లక్ష్యశుద్ధి అత్యవసరమైయున్నవి. (ఎ. ప్రె.)

సంతాన ప్రదాయిని

మందు ఖరీదు రూ. 3 లు మాత్రమే

వివాహం ఐన తర్వాత చాలాకాలం వరకు నిడ్డలుకలుగని స్త్రీలు మా మందును వరసగా యేడురాత్రులు పుచ్చుకొన్న సంతానవతులగుదురు. 7 రోజులు భర్తసంబంధం లేకుండ మా "ప్రెగ్నాల్" నాడవలెను. 8 వ రాత్రినుండి నియమం అక్కరలేదు.

ఈ మందు వేలమంది స్త్రీలకు సంతానభిక్షపెట్టింది.

ఒక "ప్రెగ్నాల్" సీసాలో 7మోతాదులుండును.

వెల రు. 2/8/- పోస్టేజి రు 0-9-0 మాత్రమే.

ఆర్డర్లను యీ దిగువ అడ్రసుకు పంపుకోండి.—

లేడీ డాక్టర్, జెనానా దవాఖానా,

సి. డి. టి. పో. బా. 34, ఢిల్లీ. 1 (2-30)

LADY DOCTOR, ZENANA DAWA KHANA,

C. D. T. Post Box 34, DELHI.

గంటల పంచాంగం

పార్థివ సం॥ జ్యేష్ఠ బ॥ ఏకాదశి

1945 సం॥ జూలై 5 గురువారం

సూ॥ ఉ॥ 2-46 గరటి సా॥ 5-48 వర్జ్యం లే॥ 4-56 మొ॥ 6-26 కు.

బ॥ ద్వాదశి జూలై 6 శుక్రవారం సూ॥ ద్వా॥ రా॥ 12-25 కృ॥ సా॥ 4-5 వర్జ్యం లేదు.

ఆంధ్రపత్రిక

పార్థివ సం॥ జ్యేష్ఠ బ॥ ఏకాదశి

గురువారము

మిగిలినవారి విషయం?

"తన సహచరుడైన అతడు, చివరకు ఒకడైనా సరే, ఖైదీగా ఉన్నంతకాలము, ఏ కాంగ్రెసు వాది కూడా అధికారంలో కూర్చోలేడు." అని జవహరులాల్ నెహ్రూ సిమ్లా చేరిన తక్షణము పత్రికా విలేఖరుల సమావేశములో ప్రకటించెను.

"గత మూడుసంవత్సరములలోను ధీరత్వముతో ప్రవర్తించినవారి నెవరినీ కాంగ్రెసు మరువదు వారికి ద్రోహంచేయదు." అని స్వర్గార్ వల్లభ్ భాయి బొంబాయి బహిరంగ సభలో చాటెను. ఈ నాయక ప్రముఖులు ఈ విధమైన ప్రకటనలు చేయుటవల్ల ఇంకనూ బందీలుగా నున్న కాంగ్రెసు ప్రముఖుల విషయము వీరిని క్షణక్షణమూ కలత పెట్టుచున్నదని స్పష్టమవుతున్నది. రాజప్రతినిధి వేవెలు తన పథకమును, ప్రకటించి కాంగ్రెసు కార్యవర్గ సభ్యులను విడుదల చేసినపుడు కారాగారంలో ఉన్న మిగతా కాంగ్రెసు వాదుల సంగతేమని ఒక్కుమ్మడిగా ప్రతివారు ప్రశ్నింప ప్రారంభించిరి. పథకమును, కాంగ్రెసు వారామోదించితేనే వారి విడుదలచేయ ప్రభుత్వము సంకల్పించెనను సూచనకూడబయలుదేరెను. కార్యవర్గసభ్యులతోపాటు - మిగిలిన కాంగ్రెసు వారిని కూడ విడుదల చేసిన, ప్రతిష్టంభనా పరిష్కారమునకు వాతావరణము ఇంకనూ అనుకూలముగా నుండెడిదని బ్రిటిషు పార్లమెంటులో ఒక సభ్యుడు సూచించి యుండెను. దేశీయులు కూడ అనేకు లదే విధముగ భావించిరి. కాని అలా జరుగలేదు.

డా॥ పట్టాభిగారు వ్యాఖ్యానించినట్లు, 1931 లో కూడ ముందు కార్యవర్గ సభ్యుల విడుదల జరిగి, గాంధి—ఇర్విన్ ఒడంబడిక జరిగిన పిమ్మట నే యావత్తు కాంగ్రెసు ప్రముఖుల విడుదల జరిగినది. వారి చరిత్రను జ్ఞప్తికి తెచ్చుటవల్ల ప్రజలకు కాస్త నెమ్మది ఏర్పడినది. తమ సహచరుల విడుదల నాధారముటకు కాంగ్రెసువారు, వేవెలు పథకమును ఆమోదించి, అధికారము స్వీకరింపరని నమ్మకము కలిగినది. కాంగ్రెసు వారు అందరి విడుదల చర్చలలో ప్రధానస్థాన మాక్రమించి సమస్య సమయమునకే వారి విడుదలకూడ ఒకరుగురని ఊహించిరి. దీనికి తగినట్లుగా కొన్ని రాష్ట్రములలో విడుదలలు, జరిగి కాంగ్రెసువారు నిరోధము లేని పనిచేసెను. కాని రేపో మొన్నటిదాకా రాష్ట్రప్రభుత్వము లన్ని ఒక విధానమును అనుసరించుచున్నట్లులేదు. అంతేకాక కొన్ని రాష్ట్ర ప్రభుత్వములు అవలంబించుచున్న పద్ధతి విచిత్రమై, గ్రాహ్యమునకు దూరమగుచున్నది.

ఈ రాష్ట్రప్రభుత్వము దభాలవారీగా అప్పుడప్పుడు రాజకీయ ఖైదీలను కొందరిని విడుదల చేయుచూ వచ్చినది. ఇది కాంగ్రెసు కార్యనిర్వాహక సభ్యుల విడుదల సిమ్లా సమావేశమునకు పూర్వము అనంతరము కూడ జరిగియుండెను. పూర్వము జరిగిన వాటికి ఎవరు ఏ విధమైన ప్రాముఖ్యము ఇవ్వరు. కాని అనంతరము జరిగిన వాటిని ఆ విధముగ ఎంచరు. గత వారములో చాలామందిని విడుదల చేసియుండిరి. ఇంకను విడుదల కావలసినవా రనేకులున్నారు. వీరి విడుదలకు కారణ మేమిటో, మిగిలినవారి నిర్బంధమునకు కారణ మేమిటో మా కర్థమగుట లేదు. తమిళనాడు కాంగ్రెసు, కార్యనిర్వాహకులు నడలివేయబడి ఆంధ్ర కాంగ్రెసు నిర్వాహకులు విడుదల కాకపోవుట విచిత్రముగ కనుపడక మానదు. ఆరు నెలల కొకసారి పరిశీలన చేసి వారి వారిని విడుదలచేసినట్లేవీరినికూడ విడుదల చేసితిమని సమాధానము చెప్పవచ్చును. ఈ వాదము యుక్తవంతమైననూ పటుత్వహీనమైనది. అసలు ఈ ఆరుమాసముల పరిశీలన అనుదానికి అర్థములేదు. బయటనున్నట్లయితే ఏదో చర్యలు జరుపుదురను భయకారణము చేత కదా వీరిని నిర్బంధమునందుంచినది? అలా ఇంతవరకు వారిని మూడుసంవత్సరములుంచిరి. నిర్బంధములోనున్నపుడు వారే విధమైన చర్యలు జరుపలేరు సరికదా, సాధ్యముకూడా కాదు. అయితే ఇక ప్రభుత్వము ఆరునెలల కొకసారి పరిశీలించవలసిన దేమిటి? 1942 సం॥లో ఏదో చేయ ఉద్దేశించినారనే నమ్మకమువీరిపై 1945 లో ఇంకనూ వారిని నిర్బంధమునందుంచుట ఎంత అపసవ్యమో ఎంత అన్యాయమో వేరేచెప్పనవసరము లేదు. ఏ ఆగష్టుతీర్మానము ననుసరించి వీరినందరినీ నిర్బంధమునందుంచినారో, దానికర్త, అతని నన్నిహితులు విడుదలై ప్రభుత్వముతో సంభాషణలు జరుపుచుండగా వారి అనుచరవర్గమును ఇంకనూ బందీకృతులుగా నుంచుట విపరీతము. 1945సం. 1942 కాదని గాంధిజీ, తదితరులు చెప్పియుండిరి. అంతేకాక, ప్రస్తుత రాయబారములు విఫలమైనప్పటికీకూడ జపాను యుద్ధము పూర్తి అయ్యేవరకు ఎట్టి ఉద్యమము తలపెట్టమని కాంగ్రెసు అధ్యక్షుడు విస్పష్టముగా ప్రకటించి యుండెను. ఇక అలాంటప్పుడు ప్రభుత్వమునకు ఏలాటి కుశంకలు, అనవసరము. రాజప్రతినిధి తన ప్రథమ ఉపన్యాసములో, "ఇరుపక్షములూ కూడ మరువవలసినది, క్షమించవలసినదిఉన్నది." అనెను. ఆయన నెలిపిచ్చిన ఈ సమాధాన భానము, ప్రకాశించవలెనన్న రాజకీయఖైదీలందరి విడుదల జరుగవలసియున్నది. కొద్ది రోజులలో అధ్వైజరీ ప్రభుత్వము ఎలాగుఅంతర్జాతీయమైనదనుకొనుచున్నది. అంతకుముందే రాజకీయ ఖైదీలందరి విడుదల జరిగిన వారి నిష్క్రమణకు కాస్తంత మెరుగు రాగలదు. కాబట్టి ప్రభుత్వము పరిస్థితులన్నిటిని గమనించి, రాజకీయ ఖైదీలందరినీ వెంటనే విడుదలచేసి సరసన నమ్ముదున్నాము.

రాజప్రతినిధి వీటో అధికారం

ప్రయోగం విషయంలో వేవెల్ హామీ

కార్యవర్గ సమావేశములో ఆజాద్ వివరణ

సిమ్లా, జూలై 3: కాంగ్రెస్ మహాసభాధ్యక్షుడు నేడు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభలో రెండు గంటలసేపు ఉపన్యసించుచూ సమావేశమునకు పూర్వము వేవెల్ ప్రభువు తనతోనూ, గాంధిమహాత్ముడినితోను చర్చించినప్పుడు స్పష్టీకరించి యుండినట్టియు, వివరించి యుండినట్టియు వేవెల్ పథకముయొక్క సమగ్రరూపమును నివేదించిరి. అని అసోసియేటెడ్ ప్రెస్ రాజకీయ విలేఖరి వ్రాయుచున్నాడు.

వర్కింగుకమిటీవారు బొంబాయిలో సమావేశమైనప్పుడు కాంగ్రెస్ మహాసభాధ్యక్షునికి ఒక ఆజ్ఞాపత్రి మొసంగియుండిరి. నాయకుల సభకు పూర్వము వేవెల్ ప్రభువును ఇంటర్వ్యూచేసి కొన్ని విషయములను స్పష్టంగా తెలిసికొనవలసినదని దానిలో వారు కోరియుండిరి. వర్కింగ్ కమిటీ సభ్యుల సంశయములు తొలగింపబడెనని సంభాషణల అనంతరము కాంగ్రెస్ మహాసభాధ్యక్షునికి సంతృప్తికలిగిన యెడల, వారు నాయకుల సభలో పాల్గొనుటకు అధికారమొసంగియుండిరి.

వర్కింగ్ కమిటీ సభ్యుల సంశయములు ఈక్రింది విషయములకు సంబంధించియుండెను. (1) రాజప్రతినిధి వీటో అధికారము, (2) యుద్ధవ్యయము, యుద్ధమునకు కావలసిన ద్రవ్యము సమకూర్చు బాధ్యత ఆర్థిక సభ్యునిపై వున్నను ఈ ద్రవ్యమును ఖర్చు చేయువారు యుద్ధశాఖ సభ్యుడు (సర్వసేనాధిపతి) అయివుండును. (3) క్రిప్సు ప్రతిపాదనములలో సంకల్పింపబడినట్లు తన రాజ్యాంగ విధాన నిర్మాణము విషయమై నడుముకట్టి పనిచేయుటకు వేవెల్ పథకము తాత్కాలిక ప్రభుత్వమునకు అవకాశ మొసంగునా? భవిష్యత్ భారత రాజకీయ సమస్యను వేవెల్ పథకము పరిష్కరించునా?

రాజప్రతినిధి వీటో అధికారము విషయమై వర్కింగ్ కమిటీ సభ్యులమనములయందుండిన సంశయములు అజాద్-వేవెల్ సంభాషణల సమయమున తొలగింపబడెను. ఈ విధముగానే, యుద్ధఖర్చు విషయమున, యుద్ధశాఖ సభ్యుడు యుద్ధఖర్చులకై బడ్జెటు నివేదించినను, బడ్జెటును జాగ్రత్తగా పరిశీలించి ఎంతవరకు దానిని తగ్గింపవలెను, ఎంతద్రవ్యము మంజూరు చేయ వీలగును అను విషయములు తెలుపు అధికారము ఆర్థిక సభ్యునకు వుండునని రాజప్రతినిధి సూచించెను. ఇంక భవిష్యత్ భారత రాజ్యాంగ విధానమునకు సంబంధించిన మూడవ విషయము - నూతన కార్యనిర్వాహకవర్గ మేర్పడగానే, భవిష్యత్ భారతరాజ్యాంగ నిర్మాణసమస్యా పరిష్కారమునకు చర్చల్లు, దైనందిన వేవెల్ పథకము సంకల్పించుచుండెనని వేవెల్ ప్రభువు తెలిపెను.

వేవెల్ ప్రభువు వివరణవల్ల అనుమానములు తొలగెనని మౌలానా అజాద్ గారు సంతృప్తిపొందె ఆహూతులైన కాంగ్రెస్ నాయకులందరు సిమ్లా సభకు హాజరుకావలెనని ఉత్తరువు జారీచేసిరి. సిమ్లాసభలో గూడ ఈ మూడు విషయములపై ప్రస్తావనలుజరిగెను. చర్చల పోకడవల్లను, వేవెల్ ప్రభువు వివరణవల్లను ఈమూడు విషయములపై కాంగ్రెస్ ప్రతినిధులు సంతృప్తి పొందిరి.

'వేవెల్ పథకము తగినంత అధికారమును భారతీయుల హస్తగతము చేయుట లేదు. ఐనప్పటికి క్రిప్సు ప్రతిపాదనలలో సంకల్పింపబడినట్లు నూతన రాజ్యాంగ విధాన నిర్మాణమునకు సాధ్యమైనంత త్వరలో ప్రజాప్రతినిధి పరిషత్తును సమావేశపరుప నీలగు షరతులు జారిలో కలవు' అని కాంగ్రెస్ వారు భావించుచున్నట్లు లాలీ సంభాషణలవల్ల తెలియుచున్నది. ఈ కారణంచేత యీప్రాంతీయ ప్రభుత్వము దలచుచున్న ప్రభుత్వపు యొక్క తాత్కాలిక స్వరూపము కాంగ్రెస్ వారి బాధింపటలేదని చెప్పుచున్నారు. వేవెల్ పథకమును కాంగ్రెస్ వారు అంగీకరింపక క్రొత్త ప్రభుత్వ మేర్పడినతరువాత నూతన రాజ్యాంగ నిర్మాణమునకై ప్రజాప్రతినిధి పరిషత్తును త్వరగా సమావేశపరుచునట్లు చేయవీలగునని కాంగ్రెస్ వారు భావించుచున్నట్లున్నది.

ఈ విషయములు సన్నిహితిని కాంగ్రెస్ మహాసభాధ్యక్షుడు వర్కింగ్ కమిటీవారికి వివరముగా తెలియజేసిరి. కాంగ్రెస్ మహాసభాధ్యక్షుని వివరణకు మరికొన్ని విషయములు కలుపుకొనుచు, కాంగ్రెస్ పక్షపు నాయకులసభలో మౌలానా అజాద్ గారు యిచ్చటకే గ్రాపింపబడిన బస్సందనుల సందర్భమున ఆయన ఆవలంబించిన వైఖరిని సమర్థించుటకుగాను గాంధిమహాత్ముడు ఉపన్యసించెను. అనేక విషయములపై నాలుగంటల సభ్యులు చదివిన్నిన సంశయములను గాంధిమహాత్ముడు, మౌలానా అజాద్ గారును పరిష్కరించిరి.

వేవెలుతో కలిసి ఆమోదించిన సారాంశములు

ముస్లింలీగ్నూ, కాంగ్రెసున్నూ సైప్రాయి కొత్త కార్యవర్గంలో చేరి పని చేయుటకు సమ్మతించాయి. సైప్రాయి కార్యవర్గంలో చేరుటకు తగినవారి పేర్ల జాబితాలను యీ రెండు సంస్థలున్నూ సైప్రాయివద్ద దాఖలు చేయుటకు సమ్మతించాయి. కనుక వేవెలు పథకం జయప్రదమౌతుంది. దేశంలోని ముఖ్యమైన ప్రముఖ వర్గములన్నింటి తరఫున ప్రతినిధులు సైప్రాయి కార్యవర్గంలో ఉంటారు అని అసోసియేటెడ్ ప్రతినిధి వ్రాస్తున్నాడు.

గత సప్తవారం నాడు జరిగిన సిమ్లా సభలో సైప్రాయితో కలిసినప్పుడు యీ క్రింది సారాంశములకు ఉభయపక్షములవారు సమ్మతించారు.

(1) జపానుకు జయించేవరకు జపానుతో యుద్ధమును సర్వసమర్థంగా కొనసాగించవలెను.

(2) సైప్రాయి కొత్త కార్యవర్గములో ఉండి పని చేయుటకు వ్యవహార శాఖ్యులు వహించవలవారిని కొందరిని నిర్ధారణచేయవలెను.

(3) కొత్తకార్యవర్గం ఏర్పడినమ్మట భారతదేశానికి ఉత్తరోత్తర ఎటువంటి రాజ్యాంగవిధానము ఉండవలెనో ఆ సమస్యను పరిష్కరింప మూసుకొనవలెను.

(4) అటువంటి కొత్తరాజ్యాంగ విధానము అమలులోనికి వచ్చేవరకున్నూ ప్రస్తుతమున్న రాజ్యాంగవిధానమునే అనుసరించి వ్యవహరించవలెను.

(5) సైప్రాయి తన పీఠంలో అధికారమును చలాయించే విషయమునుగూర్చి వేవెలుప్రభువు తన పథకానికి ప్రసంగంలో చెప్పిన సమాధానమునున్నూ ఇండియా కార్యదర్శి యగు అమెరీగారు కానున్న సభలో నొసంగిన ఉపన్యాసమందు చెప్పిన సమాధానమునున్నూ ఆమోదించవలెను.

పై చెప్పిన అయిదు సారాంశములను సభలో అందరూ సైప్రాయి ఎరుట ఆమోదించారు.

ముస్లింలీగు తప్ప మిగిలిన పార్టీలవారందరూ సైప్రాయి కార్యవర్గమునకు తగినవారిని సిఫారుసు చేస్తూ పేర్ల జాబితాలను జూలై 6 తేదీకి ఆలస్యం కుండా సైప్రాయికి దాఖలు చేస్తామన్నారు. ముస్లింలీగు నాయకుడగు జిన్నాగారు తన ముస్లింలీగు వర్కింగుకమిటీలో సంప్రతించిన అనంతరముమాత్రమే తన పేర్ల జాబితాను దాఖలుచేస్తామన్నాడు కాని, పైచెప్పిన 5 సారాంశములను జిన్నాగారు ఆమోదించారు.

సైప్రాయి కార్యవర్గంలో ఎవరెవరి తరఫున ఎందరుండవలెనే విషయమై మార్గమే సమానాంగీకార మేర్పడలేదు. భిన్నపక్షములవారికి యీ విషయములో సమాధాన మేర్పడనందుచేత, సైప్రాయి తన నేడేమో ప్రసంగంలో విశదపరచిన విధంగా చాన్సు తగినవారిని నిమంత్రిస్తానని అన్నాడు. కాని, పార్టీ నాయకులలో సంప్రతించి ఆపని చేస్తానన్నాడు-షెడ్యూల్డుతరగతులకు చెందనటువంటి హిందువుల కున్నూ, మహమ్మదీయులకున్నూ సమ ఉద్యోగ ప్రాతినిధ్యం ఉండేటట్లు చేస్తానని మాత్రం వాగ్దానం చేశాడు.

సైప్రాయి యీ ప్రకారంగా తన నిమంత్రణా పూర్తిచేసిన మీమ్మట తాను తయారుచేసిన నికరమైన జాబితాను నాయకులసభలో తిరిగి వారి ఆమోదమునకై నివేదిస్తాడు. అప్పుడు సభవారు ఆ జాబితాను ఆమోదిస్తున్నామని గాని, నిరాకరిస్తున్నామని గాని చెప్పాలి.

వేవెలు చేస్తున్న యీ ఏర్పాటు తాత్కాలిక ప్రభుత్వవర్గమే గనుక ముస్లింలీగువారు ఆమోదింపటలేదని చెప్పుచున్నారు. ఈ విషయంలో ముస్లింలీగు వర్కింగు కమిటీ ఇంకా ఒక నిర్ధారణకు రాలేదు. సిమ్లాలో కాంగ్రెసు వర్కింగుకమిటీ సమావేశమై పేర్ల జాబితా తయారు చేస్తారు.

తానే సైప్రాయిగా ఏ పార్టీకి చెందినవారి పేరైనా సరే, ఉత్తమమైన వారిని నన్నదని నియమిస్తానని గాంధీజీ అన్నాడు. దానిని బట్టి మూడో కాంగ్రెసువారు ఏర్పడినంతవరకు కాంగ్రెసులో నాయకాగ్రగణ్యులైన వారిని రక్షించు జాబితాలో చేర్చవలదని తోచుచున్నది.

కాంగ్రెసువారు తయారుచేసే పేర్ల జాబితా

కాంగ్రెసు వారు తయారుచేసే పేర్ల జాబితా యీక్రిందివిధంగా ఉంటుందని నిశ్చయంగా తెలుస్తోంది.

1. షెడ్యూల్డు జాతులకు చెందనటువంటి హిందువులు నలుగురు (కాంగ్రెసు వారువే.)

2. జాతీయ ముస్లిములు ఇద్దరు.

3. కాంగ్రెసువారి కొనసాగుచుంటి హిందువు ఒకరు.

4. షెడ్యూల్డు తరగతికి చెందిన హిందువు ఒకరు.

5. ఒక భారతీయ క్రయిస్తవుడు (6) ఒక సిక్కు (7) ఒకపారసీ - మొత్తము 11 మంది.

నేడు మంగళవారం సాయంకాలం 6 గం॥లవరకు కాంగ్రెసు వర్కింగుకమిటీ సభజరిగింది. రేపు బుధవారం ఉదయం 9 గం॥కు తిరిగి ఆజాదుగారి బసలో సమావేశమవుతారు. మధ్యాహ్నము 2 గం॥లకు తిరిగి గాంధీజీ బసలో సమావేశమవుతారు. పేర్ల జాబితా తయారైనదా లేదా యని ఆజాదుగారిని ప్రశ్నింపగా యింకా సాధారణ ప్రధానాంశములనే చర్చిస్తున్నామన్నారు.

సైప్రాయి తన కార్యవర్గపు పేర్లను బహిరంగంగా ప్రకటించేవరకు ఆవిషయమై కాంగ్రెసు వర్కింగు కమిటీ ఏమున్నీ ప్రకటనచేయదు అని కాంగ్రెసు కార్యదర్శియగు కృపలానిగారు అన్నారు.

నేటి కాంగ్రెసు వర్కింగు కమిటీ సభకు డా॥ ఖాన్ సాహెబుగారు (సరిహద్దురాష్ట్ర ప్రధాని) కూడా ఆహ్వానింపబడినందున వారు సభకు హాజరైనారు.

జనియోరుల్ ఉలేమా సభకు అధ్యక్షుడైన మౌలానా హుస్సేను అహమ్మదు మదానీగారిని రేపు బుధవారం జరిగే కాంగ్రెసు వర్కింగు కమిటీ సమావేశానికి అజాద్ గారు ఆహ్వానించారు.

వర్కింగ్ కమిటీ సభ

(1-వ పేజీ తరువాయి)

జాతీయ ముస్లిములను కూడా చేర్చే విషయంలో వర్కింగు కమిటీ ఆజాద్ వాదనకు తప్పక మద్దతునిస్తుంది. గాంధి, ఆజాద్‌లు సూచించినట్లుగా సైప్రాయి కార్యవర్గంలో పనిచేయడానికి కాంగ్రెసుకు చెందినవారైనప్పటికీ, చెందనివారైనప్పటికీ అగ్రనాయకులనే ఎన్నుకుంటారు. కాంగ్రెసు వర్కింగు కమిటీ ఒక్క కాంగ్రెసువారిని మాత్రమే కార్యవర్గానికి ఎన్నుకోదు. పార్సీ, సిక్కు, షెడ్యూల్డు తెగలవారికు, ముస్లిం, ఇండియను క్రిస్టియను వర్గాలకు చెందిన సమర్థులను, పలుకుబడిగలవారిని కాంగ్రెసువారు ఎన్నుకుంటారు.

తాము సూచించవలసిన పేర్లలో ఒక్క కాంగ్రెసు వారినే చేర్చడం మంచి పనికాదని ఆజాద్ పట్టుదల. ఇదే అభిప్రాయం మిగతవారిలో చాలామందికి కూడా వున్నది.

కాంగ్రెసు సూచించే జాబితాలో ఈ కిందివారు వుండవలెనని తెలుస్తున్నది. (1) పంతిత్ నెహ్రూ (2) గోవిందవల్లభ్ పంత్ (3) రాజగోపాలాచారి (4) భూలాభాయిదేశాయి (5) అబ్దుల్ క్వాయం (6) అసఫాలీ (7) డా॥ దేశముఖ్ (8) డా॥ విధాన్ చంద్రరాయ్.

కాంగ్రెసుతో సంబంధం లేకపోయినప్పటికీ కాంగ్రెసువారు యీక్రింది పేర్లను కూడా నామినేట్చేయవచ్చునని తెలుస్తున్నది: (1) డాక్టర్ జాన్ హాస్సేన, (2) సర్ విక్టర్ ఇక్కెయిన్ (3) ఎన్. ఎస్. ఆనే.

కాంగ్రెస్ వీరు పోటాపోటీయే ఎక్కువ ప్రతిబంధకం కావచ్చు. కాంగ్రెస్ మహావక్తలవారు దేశం తరఫున నాప్రతినిధ్యం చేయవస్తున్న సంస్థ అని కాంగ్రెసువారి వాదన. సైప్రాయి కార్యవర్గానికి ముస్లిములను నామినేట్ చేసే అధికారం ఒక్క ముస్లింలీగుకే లేదని వీరంటున్నారు. కాంగ్రెసు ముస్లిములు కార్యవర్గంలో చేరి పక్షంలో తాము ప్రజాదరణలేనివని వస్తుందని వీరు ప్రతివాదం. శాసనరీత్యా ఉద్యోగపదవి వారు ప్రతివారి నలు విజ్ఞప్తిచేయబడినది.

రాజకీయత్యాగుల నిధి

విశ్వనాథంగారి విన్నపం

విశాఖపట్నం కాంగ్రెసు సంఘ అధ్యక్షులు శ్రీ వెన్నేటి విశ్వనాథంగారు, యిట్లు ప్రకటించుచున్నారు —

దేశ స్వాతంత్ర్యంకొరకు నిరంతర త్యాగంచేయుచు, ఆస్తులకు సైకిస్తప్పకుండా బాధపడుచున్నవారు ప్రతిట్లాలోను పలువురున్నారని, అందరికి తెలుసు. అట్టి స్వార్థరహిత స్వాతంత్ర్యవీరులకు లేమిలేకుండా చేయడం జాతీయప్రభుత్వం యొక్క విధి. కాని అంతమంచిరోజు వచ్చేవరకు, ప్రజలు తమవిధి తాము నిర్వర్తించాలి.

ప్రతి ఒకరికి నెలకు కనీసం రూ॥ 30 ఉంటే కొంత సహాయంగా ఉంటుందని సూచింపబడెను.

మన నిధికి వర్తకులు, ఉదార స్వభావులగువారు ప్రతివృత్తిలోని వారు; భూస్వాములుయివ్వదలచినంత చందాలిమ్మనికోరిక.

బిల్లాలోని విద్యార్థులు, యీ చందాలు వసూలుచేసి తోడ్పడవలెను. పని చేయదలచిన విద్యార్థులకు, అధికార పత్రము, రసీదు పుస్తకాలు కార్యదర్శి పి. కోటేశ్వరస్వామిగారు. ఏ. ఎస్. తిలకుగారు విజయనగరంలోను, పి. గంగాధరంగారు విశాఖపట్నంలోను, జి. సన్యాసిరావుగారు, గుంటపల్లియందు యివ్వగలరు.

రసీదునిధి వసూలుకొగానే పంపకం ప్రారంభించుదుము.

జిన్నా ఆటసాగదు

(1-వ పేజీ తరువాయి)

ఏమిగానీ, కాంగ్రెసులో ఆయన ఒక సమాధానానికి రాలేదు. ఇతర అల్పసంఖ్యాక సంఘములవారిని తనపక్షమునకు ఆకర్షించుకోలేక పోయినాడు. మీరు మిక్కిలి నారికికూడా తనయందు ద్వేషం పుట్టించాడు. అంతేకాదు. తనమీద అసహ్యం కలిగి తనయెడల విముఖులైన అల్పసంఖ్యాక పక్షముల వారిని కాంగ్రెస్‌లో ఏకీకరణం చేయటట్లుగా చేసినదిలానే. అట్టి అల్పసంఖ్యాక వర్గములను కాంగ్రెసు వారికే సమర్పించి కాంగ్రెసువారి, అంగబలమునే మరింతవృద్ధిచేశాడు. ఇటువంటి కాంగ్రెస్ యెడల ప్రజానీకమునకు యెక్కువ ఆసక్తి అభిమానం పూర్తిగా ఏర్పడినదనే భావం గవర్నమెంటుకు కలుగజేశాడు. తురుపుముక్కలన్నీ కాంగ్రెసువారి చేతులలోనే ఉండేటట్లుగా చేసి, ఆ కాంగ్రెసువారికే ముస్లింలీగు వంగి లొంగియుండవలసిన స్థితి కల్పించాడు. ఒకప్పుడు కాంగ్రెసులో సమానమైన అధికార ప్రాబల్యం ముస్లింలీగుకు కూడా ఉండవలెనని వాదించిన జిన్నాగారు నేడు కాంగ్రెసుకు గాసోహం అనవలసిన స్థితిలో ఉన్నాడని సిమ్లాకు వచ్చినా ఒక సుప్రసిద్ధ మితవాదనాయకుడు అన్నాడు. కనుక, ఇక జిన్నాగారు కాంగ్రెసుతో చేతులుకలిపి వ్యవహరించాలి లేదా ముస్లింలీగుకు ఊరుపేరులేకుండా చెయ్యాలి.

కాని, కొకపక్షంవారు తామే పూర్తిగా జయించామని ఉప్పొంగుతూ ఉండడమున్నూ ఇంకొక పార్టీవారు విషాదధరితులై యుంటూఉండడంగాని దేశానికి మంచిదికాదు. కనుక లీగుకున్ను కాంగ్రెసుకున్ను సమాధానభావ మేర్పడుటకు కొంతప్రయత్నం చెంటనే జరగాలి. ఈ పనికి ఆజాదుగారు పూనుకొనరు. కారణ మేమంటే ఆజాదుగారిని చాలాత్రుణీకరిస్తూ జిన్నా కొన్ని మాటలు అన్నాడు. కాంగ్రెసుపక్షంలో సుహృద్భావాన్ని సాధించగలవుగాడు. శీఘ్ర స్వరాజ్యసాధనకు పూనుకొనే ప్రాంతీపడక వేయగలడు. అంతర్జాతీయ సమావేశంలో పండిట్ నెహ్రూ భారతదేశప్రతిష్ఠను ఉన్నతస్థానికి తిప్పగలడు.

జపాను పరాభవాలైనతర్వాత, ఆసియాఖండ శాంతి సమావేశం జరుగుతుంది. ఆ సమావేశంలో అమెరికా, చైనా, రష్యా, ఇంగ్లాండులతో భారతదేశంకూడా నెహ్రూ నాయకత్వంకింద సమానస్థానాన్ని ఆక్రమించుకో గలదు. మిగతా రాజ్యాలతో భారతదేశం సరిసమాన హోదాను ప్రదర్శించడానికి వీలుంటుంది.

ఆసియాఖండంలో భారతదేశం ఈ ప్రధాన భూమికను నిర్వహించాలనీ, తద్వారా దూరప్రాచ్యంలో తన(బ్రిటను) పలుకుబడి తగ్గకుండా సహాయపడాలనీ బ్రిటిషుప్రభుత్వ ఉద్దేశం.

అంతర్జాతీయ వ్యవహారాలలో భారతదేశం స్వతంత్రంగా వ్యవహరించ గలిగినట్లయితే, అంతర్గత దేశీయ పరిస్థితులు కూడా వెంటనే మార్పు చెంది శీఘ్రగతిన అధినివేశ ప్రతిపత్తిని స్థాపించుకోడానికి వీలవుతుంది. బ్రిటను దృక్పథంలో, ప్రపంచ దృక్పథంలో ఈ మార్పును తీసుకురాగలిగిన అత్యంత సమర్థుడు ఒక్క నెహ్రూగారే. అందువల్లనే ఆయన విదేశాంగమంత్రి కావాలని అందరూ ఐక్యకంఠంతో కోరడం.

సామాన్యులు గూడా సుఖంగా జీవించాలి

డా॥ లంకసుందరం ప్రసంగం

మచిలీపట్నం, జులై 4: 'ఏ ప్రజాళికి ఉద్దేశ్యంగాని సామాన్య మానవుడు సుఖజీవితం చెయ్యటానికి తోడ్పడాలి.' భారత ప్రభుత్వం, ఎమ్. ఎస్. రాయి; బొంబాయి ప్రజాళికకర్తల ప్రజాళికలు ఊరికే నాలుగు కూలిడబ్బులు హెచ్చించటానికి సంకల్పించినవి కాని అంతకు భిన్నమేమీ కాదు అని డా॥ లంకసుందరంగారు నిన్నసాయంత్రం లక్ష్మీపురం యువజన సంఘంలో ప్రజాళికలగూర్చి మాట్లాడుతూ చెప్పారు. సర్ ఎ. పి. పాత్రో అధ్యక్షత వహించారు.

డా. సుందరంగారు ఇంకా ఇలా చెప్పారు: ఏ ప్రజాళికవేసే ముందైనా ప్రజల సాంఘిక, ఆర్థికపరిస్థితులను, క్షుణ్ణంగా ఆకళింపు చేసుకోవాలి. ఇప్పుడు ప్రపంచమంతటా పెద్ద చిన్నరాజ్యాలమధ్య కుస్తీ కలబంటి పోటీ సాగుతోంది. ఆరుకోట్ల మందికి వృత్తిలేక, పాలీనా సగటు ఆదాయం రోజుకు 6పైసలు మించకుండా, ఫలితం ఆయువు 27 అయిపోయింది. మన ఆర్థికస్థితి ఎన్నటికీ చక్కబడే యోగ్యత ఉన్నట్లు లేదు. దేశంలో సంపద తగినట్లుగా పెరగటంలేదు. సామాన్యుల ఆదాయం పెంచి, వారు సుఖించేట్లు చూడాలి.

దేశంలో బాహ్యాన్ని తొలగించాలి. దేశసంపదను పెంచాలి. ఆదాయం సమంగా పంచాలి. స్వంతానికి లాభాలు సంపాదించాలనే దురాశ పోవాలి. సర్వేజనా సుఖినోభవంతు అనేసూత్రంపైనే ప్రజాళికలు అయినా ఆధారపడాలి."

"అది చిన్నాగారి పని. కాంగ్రెసు ఎప్పుడూ తేలుపులు గెలుచుకునే పార్టీయేనని నిన్నటిసభావేశంలో నేను స్పష్టంగా చెప్పాను. జిన్నాగారు సూకూ సూకూ కుదరదనే ధోరణిలో వున్నారు. అల్లాంటప్పుడు రాజీ అంటూ కావాల్సి వస్తే ఆయనే వస్తాడు.

లీగు సహాయనిరాకరణం చేసినా కాంగ్రెసు ప్రభుత్వాన్ని స్వీకరిస్తుందా అని అడిగగా ఆజాదుగారు యిలా అన్నారు: "అది వైస్రాయి నిర్ణయించాలిసి విషయము, కాంగ్రెసు తన వైఖరి నిర్మాణాత్మకమేననియుజుపుచేయటానికి ఎంతదూరం పోవాలో అంతదూరం పోయింది. సిమ్లా సభలో పాల్గొనడానికి పూర్వం రాజకీయ ఖైదీలందరిని వదలండీ అని కాంగ్రెసు ఖండించి అడగలేక పూరుకోలేదు. దాని వైఖరి స్పష్టంచేయటానికే ఆవిషయంలో యిదమిత్థమని యిప్పుడు పట్టుపట్టలేదు!

మంగళవారం ప్రారంభమయ్యే కార్యసంఘసభ రెండుమూడురోజులు జరగవచ్చునని ఆజాద్‌గారు సూచించారు. సిమ్లాసభవిషయాలేగాక యితరవిషయాలు కూడా అప్పుడు చర్చిస్తారు. ఆజాద్‌గారి ఆరోగ్యాన్ని గురించి అడుగగా "వంట్లో అంతగా బాగాలేదు. ఏదో బండి నడుస్తూనేవుంది. యిది అత్యావసరమైన వ్యవహారం కాబట్టి జరిగితీరాల్సిందే" అని అన్నాడు. (ఫ్లోబ్)

నెహ్రూ విదేశాంగమంత్రి

(1-వ పేజీ తరువాయి),

బోతున్నది. ఆ సమావేశంలో జనాభా సిన్నా ఏకాభిప్రాయాన్ని సాధించడం కష్టసాధ్యమైన విషయం. ముస్లింలీగు కూడా చివరకు నిజపరిస్థితికి, వాదనాబలానికి తల వొగ్గక తప్పదు.

వైస్రాయి కార్యవర్గంలో పండిట్ నెహ్రూ చేరడంవల్ల రెండువిధాల ప్రయోజనం చేకూరుతుంది. పండిట్ నెహ్రూ అపూర్వ ప్రతిభాశాలి. కార్యవర్గంలో తన ప్రతిభవల్ల వివిధవర్గాల మధ్య సామరస్యాన్ని సాధించగలవుగాడు. శీఘ్ర స్వరాజ్యసాధనకు పూనుకొనే ప్రాంతీపడక వేయగలడు. అంతర్జాతీయ సమావేశంలో పండిట్ నెహ్రూ భారతదేశప్రతిష్ఠను ఉన్నతస్థానికి తిప్పగలడు.

జపాను పరాభవాలైనతర్వాత, ఆసియాఖండ శాంతి సమావేశం జరుగుతుంది. ఆ సమావేశంలో అమెరికా, చైనా, రష్యా, ఇంగ్లాండులతో భారతదేశంకూడా నెహ్రూ నాయకత్వంకింద సమానస్థానాన్ని ఆక్రమించుకో గలదు. మిగతా రాజ్యాలతో భారతదేశం సరిసమాన హోదాను ప్రదర్శించడానికి వీలుంటుంది.

ఆసియాఖండంలో భారతదేశ